మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 129 బుధవారం 29 - 10 - 2025 పేజీలు: 8 వెల: 4

## ర్యాగింగ్ చట్టరీత్యా నేరం




3లో..



# మొంథా తుఫానుపై అత్యవసర సమీక్ష

- రంగంలోకి సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్
- నేటి అర్ధరాత్రికి కాకినాడ సమీపంలో తుఫాను తీరం దాటే అవకాశం
- పంట నష్టంపై డ్రోన్ల నిఘా : క్షేత్రస్థాయి సమాచారం కీలకం

మన గళం, అమరావతి, అక్టోబర్ 28: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపాను కోస్తాంధ్ర తీరం వైపు అత్యంత వేగంగా దూసుకొస్తున్న నేపథ్యంలో, ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం అమరావతిలోని ఆర్‌టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో కలిసి మొంథా తుపాను ప్రభావం, ప్రభుత్వ సన్నద్ధతపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ను నిరంతరం పర్యవేక్షించాలని, భారీ వర్షాల కారణంగా వాగులు ఆకస్మికంగా పొంగిపొర్లే ప్రమాదం ఉన్నందున మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి మంత్రులను, అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మొంథా తుపాను అత్యంత వేగంగా తీరానికి సమీపిస్తోందని, నేటి అర్ధరాత్రికి కాకినాడకు దక్షిణంగా తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే కాకినాడ, మచిలీపట్నం, విశాఖపట్నం సహా పలు తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, తుపాను తీరం దాటే అవకాశం ఉన్న కాకినాడ పరిసర ప్రాంతాలకు తక్షణమే మరిన్ని ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ బృందాలను తరలించాలని ఆదేశించారు. గడచిన హుద్ హుద్ తుపాను సమయంలో కేవలం నాలుగు రోజుల్లోనే ప్రజలను గట్టెక్కించిన స్ఫూర్తితోనే ఇప్పుడు అదే పట్టుదలతో పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తుపాను ప్రభావంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కోనసీమ, ప్రకాశం, నంద్యాల, కడప, తూర్పుగోదావరి 2 లో..



## సౌరశక్తిలో స్త్రీల భాగస్వామ్యం కీలకం

మన గళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 28: సౌరశక్తిని కేవలం విద్యుత్ ఉత్పత్తికి మాత్రమే కాకుండా, సామాజిక సాధికారతకు, సమ్మిళిత అభివృద్ధికి సాధనంగా చూడాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అంతర్జాతీయ సౌర కూటమి ఎనిమిదో సదస్సు ప్రారంభ ప్లీనరీని ఆమె మంగళవారం ప్రారంభించి ప్రసంగించారు. సుస్థిర 2 లో..

## 20 ఏళ్లలో బీహార్ యువత ఆశలు అణచివేత



- బీజేపీ-జేడీయూ సర్కారుపై రాహుల్ ఫైర్

మన గళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 28: బీహార్‌లోని బీజేపీ-జేడీయూ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని తిరోగమనంలోకి నెట్టివేసిందని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక రంగాలలో బీహార్ దేశంలోనే అట్టడుగు స్థానంలో ఉండడానికి గత ఇరవై ఏళ్లుగా అధికారంలో ఉన్న మోదీ-నితీశ్ ప్రభుత్వమే కారణమని ఆయన ఆరోపించారు. ఇటీవల బీహార్ యువతతో జరిగిన చర్చల 2 లో..

## మిశ్రమ పంటలు సాగు చేయాలి



- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

మనగళం, పత్తికొండ : రైతులు ఒకే పంట రకం మీద ఆధారపడకుండా, భూమి పరిస్థితులకు అనుగుణంగా రెండు లేదా మూడు రకాల పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం పత్తికొండ మండలం కోతిరాళ్ల గ్రామంలో పత్తి పంటను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు మూడు పంటల సాగుతో రైతులకు ఉత్పత్తి, ఆదాయం 2 లో..

## 'మొంథా' తుఫాను అలజడి



- కాకినాడ పోర్టులో 10వ నంబరు అత్యంత ప్రమాద హెచ్చరిక జారీ!

మన గళం, కాకినాడ, అక్టోబర్ 28: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను తీవ్రరూపం దాల్చి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు అత్యంత వేగంగా దూసుకొస్తోంది. ఈ నేపథ్యంలో, తుపాను ప్రభావాన్ని ఎదుర్కోవడానికి కాకినాడ పోర్టులో అత్యంత తీవ్రమైన హెచ్చరిక అయిన 10వ నంబరు ప్రమాద సిగ్నల్‌ను అధికారులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిస్తూ, తుపాను కారణంగా ప్రజలకు ఏర్పడే ఎలాంటి ఇబ్బందిలోనైనా సహాయం అందించేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. తుపాను ప్రస్తుతం కాకినాడకు దాదాపు 270 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది, దీని కారణంగా తీర ప్రాంతాల్లో భారీ అలజడి 2 లో..

## మత్స్యకారుల సంక్షేమంపై మోదీ సర్కారు దృష్టి



మన గళం, ముంబై, అక్టోబర్ 28: మోదీ ప్రభుత్వ హయాంలో సహకార సంఘాలు పేద మత్స్యకారుల సంపదకు, అభివృద్ధికి మాధ్యమంగా మారాయని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం మరియు జాతీయ 2 లో..

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మనగళం, కర్నూలు సిటీ : మొంథా తుఫాన్ నేపథ్యంలో కర్నూలు జిల్లా వాసులు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో సూచించారు. తుపాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని, అవసరమైతే తప్పా ఎవరు బయటకు వెళ్లొద్దని కోరారు. తూపాన్ కు సంబంధించి ఇప్పటికే జిల్లా అధికారులు 2 లో..

## అవసరమైతే తప్పా బయటకు రావద్దు

- 'మొంథా' తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండొచ్చు
- వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవ్
- జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్



మనగళం, నంద్యాల : 'మొంథా' తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండొచ్చని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ సూచించారు. ప్రజలు అవసరమైతే తప్పా బయటకు రావద్దని, ప్రతిఒక్కరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని చెప్పారు. వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉందని, అయితే అనవసరంగా వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని 2 లో..

## గాజాకు పాక్ సైన్యం



మనగళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 28: పశ్చిమాసియా రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంలో భాగంగా, గాజాలో శాంతి పరిరక్షణ కోసం పాకిస్థాన్ తమ సైన్యాన్ని మోహరించడానికి సిద్ధమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ 2 లో..

# సౌరశక్తిలో స్త్రీల భాగస్వామ్యం కీలకం




అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో ప్రతి రంగంలోనూ మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. మహిళా నాయకత్వం వల్లే సౌరశక్తి కేవలం కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా, లింగ వివక్ష అడ్డంకులను కూడా తొలగించగలుగుతోందని ఆమె ఉద్ఘాటించారు. సాంకేతికత, ఆవిష్కరణలు, ఉపాధి కల్పన మరియు గ్రామీణ జీవనోపాధితో సౌరశక్తిని అనుసంధానించేందుకు ఒక సామూహిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆమె సభ్య దేశాలకు సూచించారు. విద్యుత్ లభించడం అనేది సమాజంలో లింగ సమానత్వానికి పునాది అని, మహిళల చేతుల్లో శక్తి లభ్యత ఉండటం వల్ల అది కచ్చితంగా ఆయా వర్గాల జీవన ప్రమాణాలను మారుస్తుందని ముర్ము విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో మారుమూల ప్రాంతాల్లోని ఇళ్లకు సైతం విద్యుత్‌ను అందించడంలో భారత్ సాధించిన అనుభవాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. చేపట్టిన 'సోలార్ ఫర్ షీ' వంటి కార్యక్రమాలను రాష్ట్రపతి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం విధానాలు, ఆర్థిక వనరులు, నైపుణ్యాభివృద్ధి వంటి వ్యూహాత్మక జోక్యాల ద్వారా మహిళలను శక్తిమంతులుగా మార్చడానికి కృషి చేస్తోంది. భారతదేశంతో పాటు అనేక సభ్యదేశాలలో మహిళలు సోలార్ ఇంజనీర్లు, వ్యవస్థాపకులు మరియు శిక్షకులుగా ఎదుగుతున్నారని, వారు మినీ గ్రిడ్‌లను నిర్వహిస్తూ, సౌర పంపులను నడుపుతూ తమ ప్రాంతాలకు వెలుగునిస్తున్నారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అందుబాటు ధరల్లో నాణ్యమైన సౌర శక్తిని అందించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా సమానత్వాన్ని, భద్రతను పెంపొందించేందుకు కృషి చేస్తోందని రాష్ట్రపతి తెలిపారు. మెగావాట్ల సంఖ్య ద్వారానే కాకుండా, వెలుగులోకి వచ్చిన జీవితాల సంఖ్య, బలపడిన కుటుంబాల సంఖ్య ద్వారా మన పురోగతిని కొలవాలని ఆమె సభ్య దేశాలకు హితవు పలికారు. సమ్మిళిత, సమానమైన ప్రపంచ నిర్మాణానికి ఈ అసెంబ్లీ చర్చలు, నిర్ణయాలు ఒక మైలురాయిగా నిలుస్తాయని రాష్ట్రపతి ముర్ము ఆశాభావం వ్యక్తం చేశారు.

# మత్స్యకారుల సంక్షేమంపై మోదీ సర్కారు దృష్టి

సహకార అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన మత్స్యకారులకు డీప్-సీ ఫిషింగ్‌కు ఉపయోగపడే రెండు ట్రావ్‌లర్‌లను పంపిణీ చేశారు. మత్స్యకారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక భాగమని ఆయన తెలిపారు. ఈ నూతన చొరవ వల్ల దేశంలోని సముద్ర రంగం యొక్క పూర్తి సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వీలవుతుందని అమిత్ షా అన్నారు. అదే సమయంలో, ఈ ట్రావ్‌లర్ల ద్వారా వచ్చే లాభం నేరుగా మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా సహకార సంఘాలు చూస్తాయని ఆయన హామీ ఇచ్చారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, శ్రమకు తగ్గ ఫలితం పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు దక్కేలా చేయడం ఈ విధానం యొక్క ప్రధాన లక్ష్యం. మత్స్యకారులను సాధికారులను చేయడంలో మరియు వారికి ఆర్థిక భద్రత కల్పించడంలో సహకార మంత్రిత్వ శాఖ యొక్క పాత్రను అమిత్ షా నొక్కి చెప్పారు. సహకారాల ద్వారా చేపట్టిన ఈ కార్యక్రమం మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడమే కాకుండా, సముద్ర ఉత్పత్తుల రంగంలో దేశ సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది. ఇది పేద మత్స్యకారుల అభ్యున్నతికి మోదీ ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను ప్రతిబింబిస్తుందని ఆయన వివరించారు.

# 'మొంథా' తుపాను అలజడి

నెలకొంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం జాతీయ విపత్తు స్పందన దళం పూర్తిస్థాయిలో సన్నద్ధమైంది. మొత్తం 25 బృందాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు తరలించి, సున్నితమైన ప్రాంతాల్లో ముందస్తుగానే మోహరించారు. ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ నరేందర్ సింగ్ బుందేలా ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, తుపానును ఎదుర్కొనేందుకు తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని, నష్టాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సెక్రటరీ స్వయంగా సమీక్ష నిర్వహించిన తర్వాతే ఈ ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. తీరం దాటిన తర్వాత తలెత్తే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు.

బంగాళాఖాతంలో తుపాను తీవ్రత పెరుగుతుండటంతో విశాఖపట్నంలోని తుపాను హెచ్చరికల కేంద్రం తీర ప్రాంతాలకు హెచ్చరికలను పెంచింది. కాకినాడలో 10వ నంబరు సిగ్నల్ ఎగురవేయగా, విశాఖపట్నం, గంగవరం, కళింగపట్నం, భీమునిపట్నం పోర్టులలోనూ 9వ నంబరు ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. ఈ తుపాను ప్రభావం పొరుగు రాష్ట్రమైన తమిళనాడుపైనా ఉండవచ్చన్న అంచనాలతో అక్కడి ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది.

# 20 ఏళ్లలో బీహార్ యువత ఆశలు అణచివేత

నేపథ్యంలో ఆయన ఈ ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన గణాంకాలను ట్విట్టర్ వేదికగా విడుదల చేశారు. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కాదని, 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం బీహార్‌ను ఎంత వెనక్కి లాగిందో చూపే అద్దం అని రాహుల్ వ్యాఖ్యానించారు.

ముఖ్యంగా, విద్యారంగంలో బీహార్ దయనీయ పరిస్థితిని రాహుల్ ఎత్తి చూపారు. 9-10 తరగతుల్లో డ్రాపౌట్ రేటులో బీహార్ 29 రాష్ట్రాల్లో 27వ స్థానంలో, 11-12 తరగతుల్లో నమోదు (ఎన్‌రోల్‌మెంట్) రేటులో 28వ స్థానంలో ఉంది. మహిళా అక్షరాస్యత విషయంలో సైతం బీహార్ 28వ స్థానంలో ఉండటం రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందనడానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం యువత ఆకాంక్షలను గొంతు నులిమి, రాష్ట్రాన్ని అనాథగా విడిచిపెట్టిందని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి, ఆరోగ్య రంగాలలో కూడా బీహార్ చాలా వెనుకబడిందని ఆయన విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి. ఉద్యోగాల కల్పనలో కీలకమైన సేవా రంగంలో బీహార్ 29 రాష్ట్రాల్లో 21వ స్థానం, ఉత్పత్తి/పరిశ్రమల రంగంలో 23వ స్థానం పొందింది. శిశు మరణాల రేటు విషయంలో 27వ స్థానం, బీమా పథకాల ద్వారా ఆరోగ్య భద్రతలో 29 రాష్ట్రాల్లో చివరి స్థానం (29వ స్థానం) దక్కించుకుంది. అంతేకాకుండా, ఇంట్లో టాయిలెట్ సౌకర్యం విషయంలో కూడా 29వ స్థానంలో ఉండటం ప్రభుత్వ పాలన తీరుకు నిదర్శనమని రాహుల్ విమర్శించారు.

మానవ అభివృద్ధి సూచీ తలసరి ఆదాయం వంటి మానవ అభివృద్ధి కొలమానాల్లో సైతం బీహార్ అట్టడుగు స్థానాల్లో ఉందని రాహుల్ పేర్కొన్నారు. తాను కలిసిన బీహార్ యువత సమర్థులు, తెలివైనవారు అని, వారు కష్టపడే గుణంతో ఎక్కడైనా రాణించగలరని కొనియాడారు. కానీ, ప్రభుత్వాలు వారికి అవకాశాలకు బదులు నిరుద్యోగం, నిరాశ మాత్రమే ఇచ్చాయని వాపోయారు. అందుకే, ఇది బదలావ్ (మార్పు)కి సమయం అని, బీహార్ ఆత్మగౌరవాన్ని తిరిగి నిలబెట్టేందుకు మహాకూటమి యొక్క న్యాయ సంకల్పాన్ని మరోసారి బలంగా చాటాలని రాహుల్ పిలుపునిచ్చారు.

# గాజాకు పాక్ సైన్యం

ట్రంప్ మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దళాల్లో పాక్ సైనికులు కూడా పాలుపంచుకోనున్నారు. ఈ మేరకు పాక్ దాదాపు 20,000 మంది సైనికులను గాజాకు పంపనుంది. ఈ కీలక నిర్ణయం తీసుకోవడానికి ముందు, ఈజిప్ట్‌లో పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిం మునీర్, ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్, అమెరికాకు చెందిన సీఐఏ ఉన్నతాధికారులతో రహస్యంగా భేటీ అయ్యారు. ఈ చర్చల తర్వాతే పాక్ దళాల మోహరింపుపై తుది నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీనిపై ఇస్లామాబాద్ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

**- పాక్ సైన్యం విధులు, వ్యూహాత్మక ప్రయోజనాలు**

గాజాలో అంతర్గత భద్రతను పర్యవేక్షించడం, మానవతా సాయం అందించడం, పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి బాధ్యతలను ఈ పాక్ దళాలు చేపడతాయి. అన్నింటికంటే ముఖ్యంగా, హమాస్‌ను నిరాయుధీకరణ చేయడంలోనూ, సరిహద్దు భద్రతను పటిష్టం చేయడంలోనూ ఈ సైన్యం కీలక పాత్ర పోషించనుంది. ఈ సైనిక మోహరింపునకు ప్రతిఫలంగా పాకిస్థాన్‌కు అమెరికా, ఇజ్రాయెల్ నుంచి భారీ ఆర్థిక ప్రోత్సాహకాలు అందనున్నాయని తెలుస్తోంది. పాక్ దళాలు ఇజ్రాయెల్, గాజాలోని ఇతర మిలిటెంట్ గ్రూపుల మధ్య బఫర్ ఫోర్స్‌గా పనిచేస్తాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

**- ఐరాస మిషన్లలో పాక్ పాత్ర**

ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యకలాపాలకు అత్యధికంగా సైన్యాన్ని పంపే దేశాల్లో పాకిస్థాన్ ఒకటిగా ఉంది. ఇప్పటికే ఆఫ్రికా, ఆసియా ఖండాల్లో ఐరాస మిషన్ల కింద 2 లక్షల మందికి పైగా పాక్ సైనికులు సేవలు అందించారు. ఈ నేపథ్యంలోనే గాజాలో అంతర్జాతీయ దళాల్లో భాగస్వామ్యం కావాలన్న ప్రతిపాదనకు పాకిస్థాన్ అంగీకరించింది. ఈ పరిణామం సున్నితమైనదే అయినా, వ్యూహాత్మకంగా లాభదాయకమని ఇజ్రాయెల్ మీడియా విశ్లేషిస్తోంది.

# 'మొంథా' తుపానుపై అత్యవసర సమీక్ష

జిల్లాల్లో పంట నష్టం ఎక్కువగా ఉందని వివరించారు. ఈ సందర్భంగా, పంట నష్టం వివరాలను రైతులు నేరుగా ప్రభుత్వానికి పంపేలా వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్‌లో మార్పులు చేయాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో పక్కా సమాచారం ఉండేలా చూడాలని సీఎం ఆదేశించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎంత విస్తీర్ణంలో నీరు నిలిచింది, ఏయే వాగులు పొంగే ప్రమాదం ఉందో కచ్చితమైన అంచనాలు రూపొందించాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ముఖ్యంగా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నందున ఎర్రకాలువకు ఆకస్మిక వరద ప్రవాహం వచ్చే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతంలో అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను, గాలుల కారణంగా కూలిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, టవర్లను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల్లోని 1.92 కోట్ల మందికి మొబైల్ ఫోన్ల ద్వారా హెచ్చరిక సందేశాలు పంపినట్లు, 2,703 జనరేటర్లను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం పోలీస్ శాఖ 81 టవర్లతో వైర్‌లెస్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తుపాను కారణంగా రోడ్లపై చెట్లు, స్తంభాలు కూలిపోకుండా, గ్రామాలకు రాకపోకలు నిలిచిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తాను ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని, యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలో ఉందని మంత్రి నారా లోకేశ్ సీఎంకు తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అవసరమైతే తప్పా బయటకు రావద్దు

హెచ్చరించారు. జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలను రాత్రి 7 గంటల నుంచి సురక్షితమైన ప్రాంతాలలో నిలుపుకోవాలని, రాత్రి ప్రయాణాలు చేయరాదన్నారు. భారీ వర్షం లేదా ఈదురుగాలులు వీస్తున్న సమయంలో ప్రజలు స్తంభాలు లేదా చెట్ల కింద నిలబడవద్దన్నారు. ముఖ్యంగా మట్టి మిద్దెలు, శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లలో నివసించే వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఏదైనా కాలువలు, వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉంటే వెంటనే అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు సమాచారం తెలియజేయాలని కోరారు. తుఫాన్ ప్రభావం విద్యుత్ అంతరాయం, ఇళ్లల్లోకి నీరు చేరడం, చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు వైర్లు తెగిపోవడం, ఎవరైనా ప్రమాదంలో ఉన్న పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 112 కు కాల్ చేయాలని, తక్షణ సహాయం అందజేస్తారని ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.

## మిశ్రమ పంటలు సాగు చేయాలి

పెరగడంతో పాటు నేల సారవంతం అవుతుందన్నారు. ఒకటే పంట రకం సాగు చేసి దాని మీద ఆధారపడడం వల్ల నష్ట పోయే అవకాశం ఉంటుందన్నారు. పత్తి పంట సాగు చేయడానికి ఎకరానికి ఎంత ఖర్చు అయింది, ఇప్పటివరకు ఎన్ని కోతలు చేశారు, ఎకరానికి ఎంత లాభం వచ్చిందని కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. మొంథా తుపాన్ నేపథ్యంలో రైతులంతా అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని రైతులకు సూచించారు. ఎవరైనా పంట కోతలు, వ్యవసాయ పనులు ఉన్నట్లయితే మరో రెండు రోజుల పాటు వాయిదా వేసుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు.

ఈ క్రాప్ నమోదు చేసుకోండి : పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలోని వ్యవసాయ ఉత్పత్తి నిల్వల భవనంలో రైతులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. ప్రతి రైతు ఖచ్చితంగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పుడు వర్షాలు ఉన్నందున ఏ పంట కూడా కోయవద్దని సూచించారు. రైతులు ఒకటే పంట సాగు చేయకుండా రెండు,మూడు రకాల పంటలు సాగు చేయడంతో పాటు పాడి పశువులను పెంచుకోవాలన్నారు. అందుకు అవసరమైన లోన్ సదుపాయం కూడా కల్పిస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ అంశాలపై రైతులకు బాగా అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పందికోన రిజర్వాయర్ నుండి నీరు సరిగా రావడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా సొసైటీ, సంఘాల ద్వారా సీసీ ఆర్ సీ కార్డు దారులకు రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా పరిష్కార చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, పత్తికొండ మండల వ్యవసాయ అధికారి వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ముందస్తు చర్యలు చేపట్టారన్న ఆయన లోతట్టు ప్రాంతాలు, నది తీరల ప్రాంతాలలో నివసించే ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ సురక్షితంగా ఉండాలన్నారు.



# సేవలు పారదర్శకంగా ప్రజలకు అందేలా చూడాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



మనగళం, పత్తికొండ : ప్రభుత్వం అందిస్తున్న సేవలు పారదర్శకంగా ప్రజలకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం పత్తికొండ గ్రామ సచివాలయం%-%3ను కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలను త్వరితగతిన పరిష్కరించేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తింపజేయడంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సచివాలయ రికార్డులు, ఫైల్ నిర్వహణ, లబ్ధిదారుల రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. డిజిటల్ రికార్డులను సమయానుకూలంగా అప్‌డేట్ చేయాలని కలెక్టర్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సచివాలయ పరిధిలో జరుగుతున్న ప్రజా సేవలు, వివిధ సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్యం పనులు, తాగునీరు, హౌసింగ్ పురోగతి, ఈ–క్రాప్ పంట నమోదు అంశాలపై కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆరా తీశారు. ఆటో డ్రైవర్ సేవ పథకం కింద 21 మందికి లబ్ధి చేకూరిందని, తల్లికి వందనం పథకం ద్వారా 928 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అయ్యిందని సచివాలయ సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంట పత్తికొండ ఆర్డీఓ భరత్, తహసీల్దార్ హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మిల్లును సందర్శించిన జిల్లా కలెక్టర్



మనగళం, గూడూరు : గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలో ఉన్న పత్తి మిల్లును జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లులో జరుగుతున్న ఉత్పత్తి కార్యకలాపాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి కొనుగోలు చేస్తున్న పత్తి నాణ్యత, నిల్వ సదుపాయాలు, యంత్రాల పనితీరు, కార్మికుల భద్రతా చర్యలపై ఆరా తీశారు. పత్తి ఉత్పత్తిదారులకు సరైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మిల్లు నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పత్తి మిల్లు యాజమాన్యం మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అంత్యక్రియల కోసం హంద్రీ నది దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది.



మనగళం, కృష్ణగిరి మండల పరిధిలోని టీ. గోకులపాడు గ్రామానికి చెందిన వ్యక్తి మరణం తర్వాత, అంత్యక్రియల కోసం హంద్రీ నది దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. నదిలో నీరు ఉధృతంగా ఉండటంతో, గ్రామస్థులు మృతదేహాన్ని మోసుకుంటూ నదిని దాటారు. ఈ దృశ్యం అక్కడి ప్రజలకు చాలా బాధ కలిగించింది. హంద్రీ నదిపై వంతెన నిర్మాణం కోసం ఇప్పటికే రూ. 7.95 కోట్ల నిధులు మంజూరైనప్పటికీ, ఇంకా నిర్మాణం ప్రారంభం కాలేదని వార్తలో పేర్కొన్నారు. ఈ విషయం పై పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించి, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రజలు, గ్రామస్తులు రవాణా సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ వార్తలో వివరించారు.

# అమరవీరుల త్యాగాలను సమాజానికి తెలియజేయాలి

**- పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి**
**- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

మనగళం, కర్నూలు క్రైం : అమరవీరుల త్యాగాలు , సేవలను సమాజానికి తెలియజేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. పోలీసులు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారని, శ్రద్ధ వహించాలని సూచించారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం, వ్యాస్ ఆడిటోరియం ఎదురుగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. కర్నూలు కొత్తబస్టాండు దగ్గర ఉన్న జెమ్ కేర్ కామినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు , కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 182 మంది పోలీసు సిబ్బంది, పోలీసు కుటుంబాల సభ్యులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్లు తగిన సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యంగా ఉంటే వారు తమ విధులను బాగా నిర్వహించవచ్చన్నారు. అమరవీరుల వారోత్సవాలలో మెడికల్ క్యాంపు నిర్వహించిన కర్నూలు జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ వైద్యుల బృందాన్ని అభినందించారు. కర్నూలు జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ సీఈఓ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో చాలా మంది పోలీసులు త్యాగాలు చేస్తుండడం వలనే అందరూ సంతోషంగా ఉంటున్నారన్నారు. ఎవరికైనా బిపి, షుగర్, గుండెపోటు సమస్యల వంటివి ఉంటే ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల వారోత్సవాల సంధర్భంగా రూ. 1499 విలువ గల స్పెషల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ ప్యాకేజి పోస్టర్ ను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ ప్రతినిధులు ఆవిష్కరణ చేయించారు. జెమ్ కేర్ కామినేని వైద్యుల బృందాన్ని శాలువ, మెమెంటోలతో జిల్లా ఎస్పీ సత్కరించారు. మెగా రక్తాదాన శిబిరంలో పోలీసులు, యువకులు 110 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన బ్లడ్ ప్యాకెట్స్ ను కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు కు అందజేశారు. కార్యక్రమంలో సదరన్ రిజియన్ హోంగార్డు కమాడెంట్ యం. మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, ఎస్పీ కృష్ణమోహన్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ రంగస్వామి,





జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ జనరల్ మేనేజర్ నదీమ్, డాక్టర్లు బాల మురళీ క్రిష్ణ, శ్రుతి , రవిబాబు, రాఘవేంద్ర, రామ్ మోహన్ రెడ్డి, ఆర్ ఐలు , ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ర్యాగింగ్ చట్టరీత్యా నేరం

**- జూనియర్లను ఇబ్బంది పెడితే ఉపేక్షించం**
**- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



మనగళం, కర్నూలు క్రైం : ర్యాగింగ్ చట్టరీత్యా నేరం అని, విద్యార్థులు తెలుసుకుని మసలుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. ఇంటరాక్షన్ పేరుతో ర్యాగింగ్ కు పాల్పడితే ఉపేక్షించమని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కర్నూల్ మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులతోపాటు సీనియర్ విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వైద్య విద్యార్థులు విద్యాభ్యాసంలో చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని, చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని, తమ కెరీర్ గురించి ఆలోచించాలని సూచించారు. ఎంతో ప్రతిభగల విద్యార్థులకే వైద్య విద్యలో ప్రవేశం దొరుకుతుందని, అంతటి కష్టాన్ని సాధించిన మీరు చిన్న విషయాలకు కృంగిపోవడం, బాధపడడం, ఎక్కువగా స్పందించడం చేయొద్దన్నారు. మీ లక్ష్యం వైద్య విద్య పూర్తి చేసి ఉన్నత శిఖరాలకు చేరడం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులకు పేరుతేవాలని, సమాజానికి సేవ చేయాలని, అంతవరకు విశ్రమించవద్దని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా కర్నూలు మెడికల్ కాలేజీకి మంచి పేరు ఉందని, ఆ రేపుటేషన్ చెడగొట్టవద్దని విద్యార్థులకు సూచించారు. ఇంటర్ తర్వాత వైద్య విద్యలో ప్రవేశించడం కష్టంతో కూడుకున్న వ్యవహారమని, మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు, ప్రలోభాలకు గురికావద్దని చెప్పారు. వైద్య విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఏవైనా సమస్యలు ఏర్పడితే మీ కాలేజీ స్థాయి నుంచి ఉన్నతాధికారి వరకు వివిధ స్థాయిల్లో సపోర్ట్ చేయడానికి అధికారులు ఉన్నారని భరోసా ఇచ్చారు. విద్యార్థులు నేరుగా తనకు కూడా కంప్లైంట్ చేయొచ్చని, సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో మూడో వ్యక్తికి తెలియకుండా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కేఎంసీ ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థిని కుటుంబ సభ్యులుగా చూసుకోవాలన్నారు. మీ తమ్ముళ్లను చెల్లెలను ఎలా చూసుకుంటారో ఇక్కడ కూడా అలానే మద్దతు ఇవ్వాలని, అనవసరంగా విద్యార్థి దశలో సమస్యలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉన్నాయని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు ఎటువంటి




సమస్య అయినా మెంటార్స్ కు, హాస్టల్ వార్డెన్ కు నేరుగా తనకైనా సమాచారం అందజేస్తే తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఏడీఎంఈ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్య విద్యను ఛాలెంజ్ గా తీసుకోవాలన్నారు. ఆ చాలెంజ్ పూర్తయ్యేంతవరకు చిన్న చిన్న ఆటుపోట్లను లెక్కచేయొద్దని, వైద్య విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందనే విషయాన్ని మరవరాదని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుక దేవి, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేషయ్య, వివిధ విభాగాల అధిపతులు, జూనియర్, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిమార్గంతోనే జీవితానికి ధన్యత

మనగళం, ఆలూరు : భక్తిమార్గంతోనే జీవితానికి ధన్యత చేకూరుతుందని, ప్రతివ్యక్తి భక్తిమార్గంలో నడవాలని ఇస్కాన్ ధర్మప్రచారకులు కీర్తిరాజదాస్ స్వామి సూచించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలూరులోని శ్రీ సాయిబాబా మందిరం నందు మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భాగవతంలోని కార్తిక దామోదరలీలపై ప్రవచించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మంగళవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజు సాయంత్రం ప్రవచనాలు, భజనలు ఉంటాయన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జి. శ్రీనివాసులు రెడ్డి, వై. వీరభద్ర గౌడ్, పి.రామాంజనేయరెడ్డి, ఒ.వీరభద్ర గౌడ్, విశ్వహిందూ పరిషత్తు మఠమందిర ప్రముఖ్ భరత్ కుబేర, కమిటీ సభ్యులు బి.ఎర్రిస్వామి, జె.



మల్లికార్జున, ఎస్.బి. శ్రీనివాసులు, బి. సూర్యనారాయణ, బి. రఘునాథ్ రెడ్డి, కె.లోకన్న గౌడ్, జె.సిద్ధ లింగయ్య స్వామి, బి. మల్లిఖార్జున, ఎం నాగేంద్రయ్య అర్చకులు జె.ఎర్రి స్వామి, నాగభూషణం స్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అండగా ఉంటుంది



మన గళం అవుకు : అవుకు పట్టణంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాద విషయం తెలుసుకొని మండల టిడిపి అధ్యక్షుడు ఐవి ఉగ్రసేనారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి , బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపడం జరిగింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించే విధంగా అన్ని రకాల సహకారం అందిస్తామని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ ప్రమాదంలో చనిపోయిన లక్ష్మీదేవి కుటుంబ సభ్యులకు తక్షణమే 10000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

## ప్రమాదం బాధాకరం...మంత్రి బీసీ



మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు రిజర్వాయర్ సమీపాన మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందడం, పలువురికి గాయాలు కావడం తనను తీవ్రంగా కలచి వేసిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ముంబై పర్యటనలు ఉన్న మంత్రి విషయం తెలుసుకొని జిల్లా కలెక్టర్ తో అధికార యంత్రాంగంతో మాట్లాడి బాధితులకి మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రమాదంలో మృతి చెందిన మహిళకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

## కార్తీక మాసంలో శనగల బసవన్నకు విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (28.10.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వర స్వామి వారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## మెగా రక్తదాన శిబిరానికి విశేషమైన స్పందన.

మన గళండోన్ పట్టణంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదురుగా క్లబ్బు హౌస్ నందుడోన్ డి.ఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించిన డోన్ సబ్ డివిజన్ పోలీసులు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 తేదీ ని పోలీస్ కమేమా రేషన్ డే గా దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. దేశభద్రత కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసులు అమరవీరుల స్మరించుకునే ఈ దినం సందర్భంగా ఈరోజు మంగళవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క మెగా రక్తదాన శిబిరానికి విశేషమైన స్పందన వచ్చిందన్నారు. ఈ రక్తదాన శిబిరం లో పోలీస్ సిబ్బంది మాత్రమే కాకుండా సాధారణ ప్రజలు కూడా విస్తృతంగా పాల్గొని522 మంది రక్త దానం చేయడం జరిగింది. రక్తదానం మహోన్నత సేవ ఒక



యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడగలదని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో డోన్ టౌన్, డోన్ రూరల్, ప్యాపిలి, రాచర్ల, జలదుర్గం, బేతంచెర్ల, ప్రాంతాల ప్రజలు ఈమహా రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడమైనది.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (28.10.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి.
బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.
మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది



## నిత్యకళారాదనా వేదికపై రాజమండ్రి వారిచే దక్షయజ్ఞంపై బుర్రకథ

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు ( 28.10.2025) శ్రీ విభూది లోవరాజు మరియు వారి బృందం, రాజమండ్రి దక్షయజ్ఞంపై బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం ఈ బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ బుర్రకథకు రాము, శాంతారామ్‌లు సహాయకులుగా వ్యవహరిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు




ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## మొంథా' తుఫాన్ ప్రభావం వలన నంద్యాల జిల్లా ప్రజలకు ఎస్పీ అత్యవసర విజ్ఞప్తి

- **భారీ వాహనాలను రాత్రి 7 గంటల నుండి సురక్షితమైన ప్రాంతాలలో నిలుపుకోవాలి....**
- **అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు%ౌ%.ప్రయాణాలు చేయరాదు....**
- **వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది...**

మనగళం శ్రీశైలం : జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ %శ్రూ% గారు వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఇప్పటికే నంద్యాల జిల్లాకు"మొంథా" తుఫాన్ ప్రభావం వలన ఆరెంజ్ అలర్ట్ ఇచ్చిన నేపథ్యంలో జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలను ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ గారు అత్యవసరంగా ఈ మార్గదర్శకాలను జారీ చేశారు. జిల్లా ప్రజలకు,పోలీసు అదికారులకు ఎస్పీ గారి ముఖ్యమైన సూచనలు జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలను రాత్రి 7 గంటల నుంచి సురక్షితమైన ప్రాంతాలలో నిలుపుకోవాలి.రాత్రి ప్రయాణాలు చేయరాదు. విపరీతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో తప్ప వర్షంలో బయటకు వెళ్లొద్దని అనవసర ప్రయాణాలు చేయవద్దు. భారీ వర్షం లేదా ఈదురుగానుల సమయంలో ప్రజలు స్తంభాలు లేదా చెట్ల కింద నిలబడవద్దు. ముఖ్యంగా మట్టి మిద్దెలలో ఉన్న వారు శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. వర్షం పడే సమయంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. నిరంతరం ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా కాలువలు, వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉంటే లేదా వరదలు వచ్చే అవకాశం ఉంటే, వెంటనే సంబంధిత స్థానిక పరిపాలనాధికారులకు అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు సమాచారం తెలియజేయాలని కోరారు. తుఫాన్ ప్రభావం విద్యుత్ అంతరాయం, ఇళ్లల్లోకి నీరు చేరడం, చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు వైర్లు తెగిపోవడం, ఎవరైనా ప్రమాదంలో ఉన్న పోలీస్



టోల్ ఫ్రీ నెంబర్ 112 కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చు. నంద్యాల జిల్లా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండి పై సూచనలు పాటించి సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (28.10.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి



# సంపాదకీయం

దేశాభివృద్ధికి సహకార సమాఖ్య స్ఫూర్తి

సహకార సమాఖ్య స్ఫూర్తి అనేది భారత దేశ సమగ్రాభివృద్ధికి మూలస్తంభం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికార పరిధులను గౌరవించుకుంటూ, పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగడమే ఈ స్ఫూర్తి అంతరార్థం. భారత రాజ్యాంగ నిర్మాతలు వివిధ రాష్ట్రాలు, సంస్కృతులు, భాషలతో కూడిన ఈ విశాల దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి మరియు పురోగమింపజేయడానికి ఒక బలమైన సమాఖ్య వ్యవస్థను రూపొందించారు. అయితే, ఈ సమాఖ్య వ్యవస్థ కేవలం అధికారాల విభజనతో సరిపోదుబీ దీనికి 'సహకారం' అనే నైతిక బంధం తోడైతేనే వాస్తవ ఫలితాలు సాధ్యమవుతాయి. దేశంలో నెలకొన్న సవాళ్లను ఎదుర్కోవాలన్నా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్నా ఈ సహకార ధోరణి తప్పనిసరి.

ముఖ్యంగా, ఆర్థిక వనరుల పంపిణీ విషయంలో సహకార సమాఖ్య స్ఫూర్తి కీలక పాత్ర పోషిస్తుంది. జీఎస్టీ అమలు తర్వాత రాష్ట్రాలకు ఆర్థిక వనరులపై ఉన్న స్వయంప్రతిపత్తి కొంత తగ్గింది. కేంద్రం పన్నులలో రాష్ట్రాల వాటాను సకాలంలో, పారదర్శకంగా అందించడం రాష్ట్రాల ఆర్థిక స్థిరత్వానికి చాలా అవసరం. అలాగే, కేంద్రం ప్రవేశపెట్టే వివిధ పథకాలకు సంబంధించి నిధులను కేటాయించేటప్పుడు, రాష్ట్రాల ప్రత్యేక అవసరాలు, భౌగోళిక పరిస్థితులు మరియు అభివృద్ధిలో వెనుకబాటుతనాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ఆర్థిక సంఘం సిఫార్సుల అమలులో కేంద్రం అత్యంత నిష్పక్షపాతంగా వ్యవహరించడం ద్వారా రాష్ట్రాలలో విశ్వాసం పెరుగుతుంది, ఇది సహకార వాతావరణాన్ని మెరుగుపరుస్తుంది. జాతీయ లక్ష్యాలను చేరుకోవడంలో రాష్ట్రాల భాగస్వామ్యం లేకుండా ఏదీ సాధ్యం కాదు. ఉదాహరణకు, 'ఒకే దేశం – ఒకే రేషన్ కార్డు' లేదా స్వచ్ఛ భారత్ వంటి పథకాల విజయం, రాష్ట్ర ప్రభుత్వాల క్రియాశీలక అమలుపై ఆధారపడి ఉంటుంది. కేంద్రం విధానాలను రూపొందించినా, వాటిని క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరవేసే బాధ్యత, యంత్రాంగం రాష్ట్రాల వద్దే ఉంటాయి. కాబట్టి, విధాన రూపకల్పన ప్రారంభ దశలోనే రాష్ట్రాలను చర్చలలో, నిర్ణయాలలో భాగస్వామ్యం చేయడం, వారి అనుభవాలను పరిగణనలోకి తీసుకోవడం సహకార సమాఖ్యకు నిదర్శనం. అప్పుడే విధానాలు అన్ని ప్రాంతాలకు అనుగుణంగా ఉండి, అమలులో వేగం పుంజుకుంటాయి.

నీతి ఆయోగ్ వంటి సంస్థలు సహకార సమాఖ్య స్ఫూర్తికి ఒక వేదికగా పనిచేయాలి. రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరియు లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొనే ఈ పాలక మండలిదేశాభివృద్ధికి సంబంధించిన కీలక వ్యూహాలపై చర్చించడానికి ఒక ముఖ్యమైన వేదిక. అయితే, ఈ వేదిక కేవలం సలహాలు ఇవ్వడం, తీసుకోవడం కాకుండా, నిజమైన పరిష్కారాలను, సమన్వయాన్ని అందించే కేంద్రంగా మారాలి. రాష్ట్రాల మధ్య ఉన్న ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడానికి, సమస్యలను పరస్పరం అర్థం చేసుకోవడానికి నీతి ఆయోగ్ మరింత కృషి చేయాలి. ఈ సంస్థను మరింత అధికారికంగా, క్రియాశీలంగా మార్చడం ద్వారా కేంద్ర–రాష్ట్రాల సంబంధాలు మెరుగుపడతాయి. ఇటీవలి కాలంలో, అంతర్–రాష్ట్ర మండలి పాత్రపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కేంద్రం, రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలను పరిష్కరించడానికి రాజ్యాంగం కల్పించిన ఈ ముఖ్యమైన వేదికను మరింత తరచుగా, ప్రభావవంతంగా ఉపయోగించాలి. రాష్ట్రాలకు సంబంధించిన కీలక బిల్లులను రూపొందించే ముందు, వాటిని చట్ట రూపంలోకి తెచ్చే ముందు ఈ కౌన్సిల్‌లో చర్చించడం ద్వారా రాజకీయ విభేదాలకు తావు లేకుండా ఏకాభిప్రాయం సాధించే అవకాశం ఉంటుంది. ఇది కేవలం న్యాయపరమైన అంశాలకు మాత్రమే కాకుండా, సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి కూడా ఉపయోగపడుతుంది. కొన్ని సందర్భాలలో, కేంద్ర దర్యాప్తు సంస్థల వినియోగం మరియు గవర్నర్ల పాత్ర వంటి అంశాలలో కేంద్ర–రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడుతోంది. ఈ పరిణామాలు సహకార సమాఖ్య మూలాలకు విఘాతం కలిగిస్తాయి. గవర్నర్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా, రాజ్యాంగ ధర్మాన్ని పాటించేలా చూడటం కేంద్రం యొక్క బాధ్యత. అలాగే, పాలక పార్టీలకతీతంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయంగా, గౌరవంగా చూడబడాలి. పరస్పర అనుమానాలు, అపనమ్మకాలు తొలగిపోయినప్పుడే ఆరోగ్యకరమైన సమాఖ్య వ్యవస్థ సాధ్యమవుతుంది.

విపత్తుల నిర్వహణ మరియు వాతావరణ మార్పుల వంటి అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవడంలో సహకార సమాఖ్య స్ఫూర్తి అనివార్యం. వరదలు, కరవులు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కేంద్రం తక్షణమే స్పందించి, రాష్ట్రాలకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందించాలి. ఈ విషయంలో రాజకీయం అనేది లేకుండా, మానవీయ కోణంలో అత్యంత వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి. అలాగే, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ వంటి దీర్ఘకాలిక ప్రణాళికలలో రాష్ట్రాల సహకారం లేకుండా దేశం పురోగమించలేదు. ఇటువంటి సమష్టి ప్రయత్నాలు దేశ సమైక్యతను, బలగాన్ని చాటుతాయి.

ముగింపులో, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే, సహకార సమాఖ్య అనేది కేవలం నినాదం కాకుండా, పాలనలో ఒక ముఖ్య విధానంగా మారాలి. కేంద్రం పెద్దన్న పాత్ర పోషించినా, రాష్ట్రాలను చిన్నవిగా చూడకూడదు. రాష్ట్రాలు తమ బాధ్యతలను గుర్తించి, జాతీయ ప్రయోజనాల కోసం కేంద్రంతో కలిసి నడవాలి. 'టీమ్ ఇండియా' స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే తాటిపై నడిచినప్పుడే, దేశం వేగంగా, సమతుల్యంగా అభివృద్ధి చెంది, ప్రపంచ వేదికపై తనదైన ముద్ర వేయగలుగుతుంది.

**– విశ్లేషణ : మునిగాల రాజు పాత్రికేయులు, డిజైనర్ టెక్ గురు. 8897975262**

# కోడుమూరు నందు అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతి

మన గళం కోడుమూరు: పి కోటకొండ గ్రామమునకు చెందిన కమ్మరి దస్తగిరి వయసు 38 సంవత్సరములు అనున్నతడు గత 16 సంవత్సరముల క్రిందట దేవనకొండ మండలం చెల్లెలి చెలిమి గ్రామానికి చెందిన వెంకటేశ్వరమ్మ అలియాస్ వరలక్ష్మి అను ఆమెను వివాహం చేసుకున్నాడు వారికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు దస్తగిరి భార్య వెంకటేశ్వరి అలియాస్ వరలక్ష్మి ప్రవర్తన సరిగా లేదు అని పెళ్లి అయినప్పటి నుండి వారి ఇద్దరి మధ్య మనస్పర్థలు ఉండి సంసారము వడుదుడుకులతో సాగినది అని ఆమె పి కోటకొండ గ్రామం నందు ఆశా వర్కర్ గా పని చేయుచు భార్యాభర్తల గొడవల వల్ల నాలుగు నెలల క్రిందట తన యొక్క ఉద్యోగాన్ని రెండు లక్షలకు అమ్ముకొని కర్నూలు వెళ్ళినది అని అక్కడ పెద్దపాడు రోడ్డులో ఉన్న హొసన్నా మందిరం వద్ద ఇల్లు తీసుకుని ఉండగా ఇప్పటికి సుమారు మూడు నెలల క్రిందట దస్తగిరి తన భార్య వద్దకు పోయి రాజీ ఇద్దరు కలిసి కాపురం ఉన్నారు అని అయినప్పటికీ కూడా దస్తగిరి వరలక్ష్మి యొక్క క్యారెక్టర్ పై అనుమానపడుచు ఇద్దరు గొడవ పడుతూ ఉండి ఇప్పటికి సుమారు 15 రోజుల క్రిందట డ్యూటీ నిమిత్తము దస్తగిరి బళ్ళారి కి వెళ్లి అక్కడనే స్టే చేయగా అప్పుడప్పుడు తన భార్యకు ఫోన్ చేయగా ఆమె లిఫ్ట్ చేయనందున గత మూడు రోజుల క్రిందట అతడు తిరిగి వచ్చి తన భార్య గురించి అనుమానపడి ఆమెతో ఒకరినొకరు గొడవ పడుతూ ఉండగా నిన్నటి దినము వరలక్ష్మి సొంత అన్న కమ్మరి శేఖర్ మరియు పెద్దమ్మ కొడుకు కమ్మరి వీరేశులు దస్తగిరిని కట్టెలతో కొట్టి గాయపరిచినారు అని ఆ తర్వాత అతడు ప్యాలకుర్తి వద్ద ఉన్న ఎర్రచందనం పార్కు వద్ద శవం అయి కనిపించినాడు అని తెలుసుకున్న కుటుంబ సభ్యులు అనగా దస్తగిరి తండ్రి వెంకటరాముడు మరియు అతని కుటుంబ సభ్యులు దస్తగిరి భార్య వరలక్ష్మి శేఖర్, వీరేష్ వీరు ముగ్గురు దస్తగిరిని చంపాలనే ఉద్దేశముతో బయట ఎక్కడో గొంతుకు ఉరివేసి చంపి ఇక్కడ తీసుకొని వచ్చి పడవేసినారు అని వారు అనుమానం వ్యక్తం చేసినారు వారే ఆ హత్య చేసి ఉండవచ్చు ఇతరులు ఎవరైనా హత్య చేసి ఉండవచ్చు. దస్తగిరి తండ్రి కమ్మరి వెంకటరాముడు ఫిర్యాదు మేరకు కోడుమూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ డివైస్ స్వామి కేసు నమోదు చేసి తదుపరి విచారణ కర్నూలు



ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ ఇన్చార్జి కోడుమూరు సర్కిల్ వారు విచారణ చేపట్టారు.



# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**– మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి – జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

మనగళం, కోడుమూరు/ తుగ్గలి : పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యార్థులకు సూచించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కోడుమూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. వంట గది, కూరగాయలను పరిశీలించిన కలెక్టర్ మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా అని ప్రధానోపాధ్యాయిని ఇందిరా దేవిని అడిగి తెలుసుకున్నారు. శుచిగా, రుచిగా, నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. భోజనం తయారు చేసే వారికి సక్రమంగా వేతనాలు అందుతున్నాయా అని విచారించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థిని లతో మాట్లాడారు. ఉపాధ్యాయులు లేకుండా కేవలం విద్యార్థిని లను మాత్రమే గదిలో ఉంచి వారితో మాట్లాడారు. ఇంగ్లీష్ లో వారి ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించారు. సామర్థ్యాలను ఇంకా మెరుగుపరచుకోవాలని కలెక్టర్ విద్యార్థినులకు సూచించారు. అలాగే విద్యా బోధన, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని అందరూ పాస్ అవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థిని లకు మెరుగైన విద్యా బోధన అందించాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థిని ల సంఖ్య ఎక్కువగా ఉండడంతో మధ్యాహ్న భోజనం సమయంలో నీటి సమస్య ఉందని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, డీఎంఎఫ్ నిధుల కింద వారం లోపు బోర్ ఏర్పాటు చేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

విద్యతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలి : విద్యార్థినుల విద్య, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం తుగ్గలి మండలం రాతన గ్రామంలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వంట గదిని పరిశీలిస్తూ మెనూ ప్రకారం భోజనం, స్నాక్స్ ఇస్తున్నారా? అని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వండిన అన్నం, పప్పు, క్యాబేజ్ కర్రీ లను కలెక్టర్ రుచి చేసి బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఈ విధంగానే రుచిగా భోజనం విద్యార్థులకు పెట్టాలని కలెక్టర్ ఉపాధ్యాయులను, వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, తదితర వాటిని అందచేశారా అని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ 10వ తరగతి విద్యార్థినులతో మాట్లాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలని సూచించారు. విద్యార్థినులకు మెడికల్ చెక్ అప్ కరెక్ట్ గా చేయించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల బాత్రూమ్ లలో రన్నింగ్ వాటర్ కావాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని, వర్షం పడితే డ్రైనేజ్ ఓవర్ ఫ్లో అవుతుందని, వాచ్ మెన్, ఏఎన్ఎం కావాలని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఎమ్ ఈ ఓ మాలతి, హెడ్ మాస్టర్ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.





# కర్నూల్ మండల పరిధిలోని ఒక వైన్స్ షాప్ తనిఖీ చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

మన గళం కోడుమూరు: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు,కోడుమూరు నియోజక వర్గం,కర్నూల్ మండలం లోని ఓ వైన్స్ షాప్‌లో అకస్మిక తనిఖీ చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కర్నూల్ మండల పరిధిలోని ఒక వైన్స్ షాప్‌లో కోడుమూరు ఎమ్మెల్యే ఈరోజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా షాప్‌లో మద్యం విక్రయాల విధానాన్ని, బిల్లింగ్ ప్రక్రియను, క్యూలో నిలుస్తున్న వినియోగదారుల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. అవసరమైన చోట సూచనలు ఇచ్చి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా మద్యం సరఫరా చేయాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే ఆదేశించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాణ్యతమైన మద్యం అందిస్తుందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హయాంలో మద్యం సరఫరా, భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రైవేట్ కంపెనీలకు లబ్ధి చేకూర్చే విధంగా నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం కలిగించారని అన్నారు. ప్రతిపక్ష నేతలుగా అప్పట్లో పలుమార్లు ప్రశ్నించినప్పటికీ సమాధానాలు ఇవ్వకుండా దాచిపెట్టారని విమర్శించారు వినియోగదారులు అందరూ తప్పనిసరిగా %ా=% కోడ్ ను యూస్ చేసి, నకిలీ మద్యాన్ని అరికట్టాలని వినియోగదారులు అందరికీ సూచనలు చేశారు.రాష్ట్రంలో మద్యం ధరలు పెంచి ప్రజలపై భారం మోపడం, క్వాలిటీ లేని మద్యం సరఫరా చేయడం, సీల్డ్ బాటిళ్లలో కల్తీ జరిగిన కేసులు వరకు నమోదు అయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.





# మద్దతు ధరకు పత్తి కొనుగోలు

- పత్తి రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి
- నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్



మనగళం, నంద్యాల: రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు పండించిన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే పత్తి రైతులు మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. రైతులకు మద్దతు ధర రూ. 8,110 కోసం పత్తిలో తేమశాతం 8 శాతానికి మించకూడదన్నారు. ప్రతి ఒక్క శాతానికి 81.10 రూపాయల ధర తగ్గుతుందన్నారు. పత్తిలో తేమశాతం 12 శాతం కంటే మించి ఉంటే పత్తిని సీసీఐ అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరన్నారు. రైతులు పత్తి పంటను ఇంటి వద్దనే ఆరబెట్టుకొని ఎండిన తర్వాత నాణ్యత గల పత్తిని మార్కెట్ యార్డు, లేదా సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు సీసీఐ కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పకుండా తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ కు అనుసంధానం కలిగిన మొబైల్ ఫోన్ ఓటీపీ కొరకు తీసుకురావాలన్నారు. రైతులు కాపాస్ కిసాన్ యాప్ ద్వారా ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లోని గూగుల్ ప్లే స్టోర్, మరియు ఆపిల్ స్టోర్ లో ఉన్న కిసాన్ మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీ స్లాట్ ని బుక్ చేసుకోవచ్చని చెప్పారు.

బుక్ చేసుకునే విధానం: కపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి. మొబైల్ నెంబర్ మరియు ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలి. లాగిన్ అయిన తర్వాత రెండవ ఆప్షన్ ఎంచుకొని స్లాట్ బుక్ చేసుకోవాలి. స్లాట్ బుక్ ఆప్షన్ ఎంచుకున్న తర్వాత మార్కెట్ పేరు, జిన్నింగ్ మిల్లు పేరు, స్లాట్ తేదీ, సమయం మరియు ముఖ్యంగా రైతు అమ్ముకోవాల్సిన సరాసరి పత్తి క్వింటాళ్లు నమోదు చేసి నిర్ధారణ చేసుకోవాలి. రైతు నిర్ధారణ చేసిన తర్వాత స్లాట్ బుకింగ్ కన్ఫర్మ్ అయినట్లుగా మెసేజ్ వస్తుంది. రైతు స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత అనివార్య కారణాల చేత సీసీఐ కొనుగోలు కేంద్రానికి రాలేని పక్షంలో 24 గంటల ముందే స్లాట్ క్యాన్సిల్ చేసుకోవాల్సి ఉంటుంది. జిల్లాలోని పత్తి రైతులందరూ పైన పేర్కొన్న సూచనలను అనుసరించి తమ పత్తిని మద్దతు ధరకు అమ్ముకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పై ప్రకటనలో పేర్కొన్నారు.

# ముగిసిన వీఓఏల రాష్ట్ర మహాసభలు

- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా సీహెచ్ రూపదేవి, కే ధనలక్ష్మి ఎన్నిక




మనగళం, నంద్యాల : ఏపీ వీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఐదవ మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ నెల 27 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు రెండవరోజుల పాటు నంద్యాల జిల్లా కేంద్రం లోని జేకే ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రతినిధులు సభలో పలు తీర్మానాలతోపాటు భవిష్యత్తు కర్తవ్యలను రూపొందించారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా సీహెచ్ రూపదేవి, కే ధనలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా మరో 13 మంది రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, 43 మంది కమిటీ సభ్యులు గా ఎన్నియ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ధనలక్ష్మి మాట్లాడుతూ రాబోయే కాలంలో వేతనం పెంపు, హెచ్ఆర్ పాలసీ అమలు కోసం పోరాటాలకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. పీడీ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలకు, 2026 ఫిబ్రవరి, మర్చి నెలల్లో జరిగే అసెబ్లీ సమావేశాల సందర్బంగా తలపెట్టిన ఛలో విజయవాడ కు వీఓఏలు సిద్ధం కావాలన్నారు. అదేవిధంగా డిసెంబర్ 31 నుండి జనవరి 4 వ తేదీ వరకు వైజాగ్ లో సీఐటీయూ అఖిల భారత మహాసభలు జరుగనున్నాయని, చివరి రోజు జరిగే ర్యాలీలో వీఓఏలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం ఆమె పిలుపునిచ్చారు. వీఓఏ ల అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ మహాసభలో పలు తీర్మానం చేశారు. కనీస వేతనం అమలు, పెండింగ్ వేతనాలు చెల్లింపు, ఆన్లైన్ పని బారాన్ని తగ్గించాలని, హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, 5జి మొబైల్స్, సిమ్ కార్డ్స్ ఇవ్వాలని,2 సంవత్సరాల స్త్రీనిధి ఇన్సెంటివ్స్ ఇవ్వాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తీర్మానం చేశారు.

# ఆర్టీసీ బస్సు - లారీ ఢీ.

- మహిళా మృతి.- పలువురికి తీవ్ర గాయాలు.





మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు రిజర్వాయర్ సమీపంలోని మలుపు వద్ద వేగంగా ఎదురేదురుగా ఆర్టీసీ బస్సు - లారీ ఢీ కొన్న సంఘటన మంగళవారం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే బనగానపల్లె ఆర్టీసీ డిపో లో అద్దె కు చెందిన %ఖజూ 2f ఇ% 7451 అనే నెంబర్ గల ప్రైవేటు బస్సు బనగానపల్లె నుండి తాడిపత్రి కి వెళ్తుండగా %ూా39 ఖు% 1009అనే నెంబర్ గల లారీ తాడపత్రి నుండి బనగానపల్లెకు వస్తుండగా అవుకు రిజర్వాయర్ మలుపు సమీపంలోకి వచ్చేసరికి రెండు వేగంగా బలంగా ఎదురేదురుగా ఢీ కొనడం జరిగింది.ప్రమాదంలో ముందుభాగం సిటు లో కూర్చున్న అవుకు మండలం శివ వరం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (55)తల భాగం నుజ్జు నుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందింది . మరో 16 మంది కి బస్సు లో కుదుపులకు తీవ్ర గాయాలు అయ్యి సృహ తప్పి ప్రయాణికులు పడిపోవడం జరిగింది.బస్సులో మొత్తం 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన ఘటన వద్ద బస్సు లారీ రోడ్డుకు అడ్డంగా ఉండడంతో దాదాపు రెండు గంటల సేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. సంఘటన స్థలానికి చేరుకున్న అవుకు పోలీసులు జెసిబి తో బస్సు లారీ వేరు చేసి రాకపోకలకు అంతరాయం కలగకుండా చేశారు .మృతి చెందిన లక్ష్మీదేవిని పోస్టు మార్టము నిమిత్తం అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిడం జరిగింది.గాయపడిన క్షతగాత్రులను అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో కొంతమందికి విషమంగా ఉండడంతో కర్నూలు, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

# రైతులకు ముంత తుఫాను వర్షాలకు పంట పొలాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసిన కోడుమూరు మండల వ్యవసాయ అధికారి



మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలోని కోడుమూరు మరియు వెంకటగిరి మరియు వర్కూరు గ్రామాలలో ముంత తుఫాను ద్వారా పడుతున్న వర్షాలకు రైతులు వేసినటువంటి పంట పొలాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఆయా గ్రామాల రైతులతో సమావేశం కావడం జరిగినది ఈ సందర్భంగా కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ రైతులతో మాట్లాడుతూ వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు పత్తిలో 13- 0- 45 ఎకరానికి ఒక కేజీ చొప్పున స్ప్రే చేసుకోవాలి. చల్లుకోవలసిందిగా రైతులకు సూచనలు అందించారు. అలాగే కంది పంటలో ప్రస్తుతం గూడు పురుగు పచ్చ పురుగు నివారణకు స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు తెలియజేశారు అలాగే 19-19-19 %ఎఖఎతీశీఅబ్తీఅవత్ం% ను ఎకరాకు కేజీ చొప్పున స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు తెలియజేశారు పప్పు శనగ పంట పైన వర్షాలు తగ్గిన వెంటనే లేదా మందు నీ ఎకరాకి 500జిమ్ ల చొప్పున స్ప్రే చేసిన యెడల కుళ్ళు తెగులు కానీ ఎండు తెగులు కానీ రావు అని వారు సూచనలు అందించారు అలాగే రైతులు %జజ×% ద్వారా పత్తి కొనుగోలు కొరకు మీ రైతు సేవ కేంద్రం ను సంప్రదించి కిసాన్ నందు నమోదు చేసుకున్న యెడల మీ ప్రత్తి నీ అమ్ముకొనే సౌకర్యం కలదని ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరమైతే తప్పా ఇళ్ల నుండి బయటకు రావద్దు
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మనగళం, నంద్యాల: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో “మొంథా” తుఫాను కారణంగా నంద్యాల జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్పా ఇళ్ల నుండి బయటకు రావద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా సరాసరి సగటు వర్షపాతం మూడు సెంటీమీటర్లు నమోదయిందన్నారు. అత్యధికంగా రుద్రవరం మండలంలో 5 సెంటీమీటర్లు, నంద్యాల అర్బన్‌లో నాలుగు సెంటీమీటర్లు, సిరివెళ్ల, గోస్పాడు, శ్రీశైలం, నంద్యాల రూరల్, ఆళ్లగడ్డ, మహానంది, కోవెలకుంట్ల, చాగలమర్రి, ఆత్మకూరు మండలాల్లో మూడు సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదయిందన్నారు. తుఫాను ప్రభావం కారణంగా వర్షాలు మరో 3 రోజులు కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలి అని కలెక్టర్ సూచించారు. విద్యుత్ స్తంభాలు, తెగిన విద్యుత్ తీగలు, వాగులు, వంకలు, చెరువులు, కెనాల్లు వంటి ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లరాదన్నారు. మట్టిమిద్దెలలో నివాసం ఉండకుండా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కలెక్టర్ సూచించారు. పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించి కాపాడుకోవాలన్నారు. తుఫాను, వర్షం సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08514 - 293903 కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు.

# అవినీతిని ఉపేక్షించొద్దు




మనగళం, నంద్యాల సిటీ : అవినీతిని ఎవ్వరూ ఉపేక్షించొద్దని, ఇలాంటి విషయాలను టోల్‌ఫ్రీ నంబర్ 1064 సమాచారం ఇవ్వాలని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో జేసీ కొల్లాబత్తుల కార్తీక్ తో కలిసి అవినీతి రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా టోల్‌ఫ్రీ నంబర్ 1064 పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎక్కడైనా అవినీతి ఘటనలు గమనించినప్పుడు వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1064 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ వ్యవస్థలలో పారదర్శకత, సమర్థత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అవినీతి రహిత సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. “అవినీతి రహిత ఆంధ్ర ప్రదేశ్ - మన అందరి బాధ్యత” అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు కృష్ణయ్య, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## నవంబర్ 2న తితిదే ఆధ్వర్యంలో నాలుగు ఎస్సీ కాలనీలలో మంగళ కైశిక ద్వాదశి వేడుకలు.



మన గళం కోడుమూరు: కార్తిక శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కోడుమూరు మండలం, వర్కూరు గ్రామం, ఎస్సి కాలనీలోని శ్రీరామాలయం, గూడూరు మండలం, పెంచికలపాడు గ్రామం, ఎస్సీకాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం, ఆళ్ళగడ్డలోని ఆదర్శ అభ్యుదయ నగర్ కాలనీలోని శ్రీరామాలయం, నంద్యాలలోని పొన్నాపురం, ఎస్సీకాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానము మొత్తం నాలుగు ఎస్సీ కాలనీలలోని ఆయా దేవాలయాలలో కార్తిక శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని మంగళ కైశిక ద్వాదశి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మ ప్రచారమండలి సభ్యులు మరియు కోడుమూరు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం పునర్నిర్మాణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎద్దుల మహేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం వారు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆయా ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి కరపత్రములను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సత్యవంతుడు అనే మాల దాసరి తన సత్యనిష్ఠ ద్వారా శ్రీమహావిష్ణువుని ఏ విధంగా సేవించి విష్ణు పదం పొందాడో తెలుపుట కొరకు, హరిదాసులను ప్రోత్సహించుటకై తిరుమల తిరుపతి దేవస్థానములు ఉమ్మడి రాష్ట్రం అంతటా నవంబర్ 2వ తేదీ, ఆదివారం సాయంత్రం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, అందులో భాగంగానే ఈ కార్యక్రమాలను వర్కూరు గ్రామం, ఎస్సీకాలనీలోని శ్రీ రామాలయం నందు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాలయం ధర్మకర్త చిన్నఐలు, తోటన్న, యం. పక్కీరయ్య, మధనశేఖర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం సభ్యులు దామోదర్,వేంకటస్వామి ఆచారి,డాక్టర్ రామకృష్ణ ,గంగాధర్ ఆచారి,మధుసూదన్, అర్వేటి కిశోర్, మొదలగు వారు పాల్గొన్నారు

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## కిష్కిందపురి' విజయం...



హైదరాబాద్ – అక్టోబర్ 28: మన గళం, సినిమా : నటి అనుపమ పరమేశ్వరన్ ఈ మధ్య కాలంలో రెండు విభిన్న చిత్రాలతో ప్రేక్షకులను పలకరించారు. విడుదలైన "పరద" ఆమె తొలి మహిళా ప్రధాన పాత్ర చిత్రం కావడం విశేషం. ఈ చిత్రంలో ఆమె ఒక గ్రామీణ యువతిగా, తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకునే ప్రయాణంలో నటించారు. అయితే, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సుమారు ?1.2 కోట్ల వసూళ్లు మాత్రమే సాధించింది. ఈ ఫలితం కొంత నిరాశపరిచినప్పటికీ, అనుపమ ఈ చిత్రాన్ని తన కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శనగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనలు వచ్చాయని అంగీకరిస్తూనే, ఈ అనుభవం నుంచి నేర్చుకుని, భవిష్యత్తులో కథల ఎంపిక విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటానని ఆమె పేర్కొన్నారు. దీనికి పూర్తిగా భిన్నంగా, ఆమె నటించిన మరో చిత్రం "కిష్కిందపురి" భారీ విజయాన్ని అందుకుంది. ఇది ఒక హారర్ థ్రిల్లర్ చిత్రం, ఇందులో అనుపమ పరమేశ్వరన్ యువ నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో కలిసి నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద 22.46 కోట్లకుపైగా వసూళ్లు సాధించి, వాణిజ్యపరంగా గొప్ప విజయాన్ని నమోదు చేసింది. ఒకవైపు కంటెంట్–ఆధారిత "పరద" ఆదరణ పొందకపోయినా, పక్కా కమర్షియల్ హారర్ జానర్‌కు చెందిన "కిష్కిందపురి" అద్భుతమైన విజయాన్ని సాధించడం ఈ మధ్య అనుపమ కెరీర్‌లో ఒక ముఖ్యమైన అంశంగా నిలిచింది. ఇది, కథాంశంతో సంబంధం లేకుండా, మార్కెట్ డిమాండ్‌ను బట్టి ప్రేక్షకులు ఎటువంటి చిత్రాలను ఆదరిస్తారనే వాస్తవాన్ని మరోసారి రుజువు చేసింది. మొత్తంగా, ఈ రెండు చిత్రాల అనుభవం అనుపమ పరమేశ్వరన్‌కు బ్యాలెన్స్‌డ్‌గా మారింది. ఒకవైపు మహిళా ప్రధాన పాత్రలో నటించి, నటిగా తన విలువను నిరూపించుకోవాలనే ఆమె తపన "పరద" రూపంలో కనిపించింది. మరోవైపు, "కిష్కిందపురి"తో కమర్షియల్ సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయినా, "పరద" లాంటి చిత్రాల అనుభవం భవిష్యత్తులో తనకు సరైన కథలను ఎంచుకోవడానికి దోహదపడుతుందని ఆమె నమ్ముతున్నారు. ఈ మిశ్రమ ఫలితాల నేపథ్యంలో, రాబోయే ప్రాజెక్ట్‌ల విషయంలో అనుపమ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

## రాశి ఖన్నా 'తెలుసు కదా' విడుదల తేదీ ఖరారు!

హైదరాబాద్ – అక్టోబర్ 28: నటి రాశి ఖన్నా కీలక పాత్ర పోషిస్తున్న చిత్రం "తెలుసు కదా" విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో రాశి ఖన్నా పాత్ర అత్యంత ఆసక్తికరంగా ఉండబోతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ప్రేక్షకులలో మంచి అంచనాలు నెలకొన్న ఈ సినిమా, ఆమె కెరీర్‌లో మరో ముఖ్యమైన చిత్రంగా నిలిచే అవకాశం ఉంది. తాజా ప్రకటన ప్రకారం, రాశి ఖన్నా నటిస్తున్న ఈ సినిమాను వచ్చే అక్టోబర్ 17న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ తేదీకి అనుగుణంగా ప్రమోషన్ కార్యక్రమాలు, ప్రీ–రిలీజ్ ఈవెంట్‌లను నిర్వహించేందుకు చిత్ర యూనిట్ ప్రణాళికలు రచిస్తోంది. ఈ సందర్భంగా రాశి ఖన్నా తన పాత్ర గురించి మరిన్ని విశేషాలను పంచుకునే అవకాశం ఉంది. రాశి ఖన్నా ఈ చిత్రంలో ఒక విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారని, ఆమె ప్రదర్శన సినిమాకు హైలైట్‌గా నిలవనుందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఆమె ఎంచుకుంటున్న కథాంశాలు, పాత్రల వైవిధ్యం కారణంగా 'తెలుసు కదా' చిత్రంపై ఆమె అభిమానులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## 'ఫౌజీ', 'స్పిరిట్'తో బిజీగా ప్రభాస్

హైదరాబాద్ – అక్టోబర్ 28: మన గళం, సినిమా : పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం రెండు భారీ బడ్జెట్ చిత్రాల షూటింగ్‌లతో అత్యంత బిజీగా గడుపుతున్నారు. ఈ రెండు సినిమాలు "ఫౌజీ" మరియు "స్పిరిట్". ఈ సినిమాలు ప్రభాస్ ఇమేజ్‌కు, ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా అత్యంత భారీ ఎత్తున తెరకెక్కుతున్నాయి. 'ఫౌజీ' ఒక యాక్షన్ ఎంటర్‌టైనర్ కాగా, 'స్పిరిట్' ఒక థ్రిల్లర్ జానర్‌లో ఉండవచ్చని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ రెండు చిత్రాల షూటింగ్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభాస్ నిరంతరం శ్రమిస్తున్నారు. ఆయన కాల్షీట్‌లు, ప్రొడక్షన్ ఖర్చులు భారీగా ఉండటం వలన, షెడ్యూల్స్ విషయంలో చిత్ర యూనిట్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.




తాజా సమాచారం ప్రకారం, ఈ రెండు ప్రతిష్టాత్మక చిత్రాల షూటింగ్ షెడ్యూల్స్ 2026 సంవత్సరం వరకు నిరాటంకంగా కొనసాగే అవకాశం ఉందని సినీ వర్గాలు వెల్లడించాయి. ప్రభాస్ వంటి అగ్ర నటుడు వరుసగా రెండు పెద్ద ప్రాజెక్టులలో ఇంత దీర్ఘకాలం పాటు నిమగ్నమవడం పరిశ్రమ దృష్టిని ఆకర్షించింది. దాదాపు ఒక సంవత్సరం పాటు ఆయన డేట్స్ ఈ రెండు సినిమాల కోసమే కేటాయించడం జరిగింది. 2026 వరకు ఈ చిత్రాలు చిత్రీకరణలో ఉండటం వల్ల, అభిమానులు వాటి విడుదల కోసం మరికొంత కాలం వేచి ఉండాల్సి రావచ్చు. ఏది ఏమైనా, ఈ రెండు సినిమాలతో ప్రభాస్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్రభాస్ బ్లాక్‌బస్టర్ చిత్రాల సీక్వెల్స్‌పై మాత్రం ప్రస్తుతం సందిగ్ధత కొనసాగుతోంది. ప్రభాస్ కెరీర్‌లోనే అత్యంత భారీ విజయాలుగా నిలిచిన సినిమాల సీక్వెల్స్‌లో "సలార్ 2" మరియు "కల్కి 2" ముఖ్యమైనవి. ఈ రెండు సీక్వెల్స్‌కు సంబంధించిన పనులను ఎప్పుడు మొదలు పెడతారనే దానిపై ఇప్పటివరకు నిర్మాణ సంస్థల నుండి ఎలాంటి స్పష్టమైన ప్రకటన రాలేదు. ప్రస్తుతం ఉన్న కమిట్‌మెంట్‌లు పూర్తయిన తర్వాతే ఈ సీక్వెల్స్ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. అభిమానులు ఈ సీక్వెల్స్‌పై ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో, దీనిపై త్వరగా స్పష్టత వస్తే బాగుంటుందని సినీ ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు.

మొత్తం మీద, ప్రభాస్ కెరీర్ షెడ్యూల్ పూర్తిగా బిజీగా ఉంది. ఒకవైపు జాతీయ స్థాయి ప్రాజెక్టులు 'ఫౌజీ', 'స్పిరిట్'తో నిమగ్నమై ఉన్నప్పటికీ, మరోవైపు 'సలార్ 2', 'కల్కి 2' వంటి సీక్వెల్స్ కోసం అభిమానులను ఎదురుచూసేలా చేస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్టులు మరియు సీక్వెల్స్‌పై ప్రభాస్ తీసుకునే తదుపరి నిర్ణయాలు ఆయన కెరీర్‌ను, భారతీయ సినిమా మార్కెట్‌ను ఏ విధంగా ప్రభావితం చేస్తాయనేది ప్రస్తుతం టాలీవుడ్‌లో ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది.

## నేచురల్ స్టార్ నాని, వివేక్ ఆత్రేయ కాంబో రిపీట్



హైదరాబాద్ – అక్టోబర్ 28: మన గళం, నేచురల్ స్టార్ నాని అభిమానులకు ఇది నిజంగా పండుగ లాంటి వార్త. బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో నాని కొత్త సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆ కాంబో మ్యాజిక్‌ను మరోసారి వెండితెరపై చూసే అవకాశం దక్కడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై పరిశ్రమలోనూ, ప్రేక్షకులలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. నాని ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈ కాంబినేషన్ ఈసారి అంతకుమించిన విజయాన్ని సాధించడం ఖాయమని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దర్శకుడు వివేక్ ఆత్రేయ తన ప్రత్యేకమైన కథన శైలి, విభిన్నమైన పాత్రల చిత్రణతో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులు. ఆయన సినిమాలు కొత్తదనం, హాస్యం, మరియు భావోద్వేగాల మేళవింపుగా ఉంటాయి. ఈసారి నాని కోసం ఆయన ఎలాంటి కథను సిద్ధం చేశారు అనే దానిపై సినీ అభిమానులలో ఉత్కంఠ నెలకొంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ చిత్రం కూడా వివేక్ ఆత్రేయ మార్క్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని, నాని పాత్రలో కొత్త వేరియేషన్‌ను చూడవచ్చని తెలుస్తోంది. నాని నటనా పరిధిని పూర్తి స్థాయిలో ఉపయోగించుకునే విధంగా వివేక్ ఆత్రేయ కథను మలిచినట్లు సమాచారం. ఈ సినిమా నిర్మాణ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నాని వరుస హిట్‌లతో దూసుకుపోతున్నారు. ఆయన ఎంపిక చేసుకుంటున్న కథాంశాలు, మరియు దర్శకుల టాలెంట్‌పై నమ్మకంతోనే ఈ కొత్త ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్స్ మరియు ప్రారంభ తేదీ గురించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి. నాని, వివేక్ ఆత్రేయ కలయికతో వస్తున్న ఈ సినిమా తెలుగు సినీ పరిశ్రమలో ఒక హాట్ టాపిక్‌గా మారింది. ఈ కాంబో రెండోసారి కలవడం పట్ల ట్రేడ్ వర్గాలు కూడా సానుకూలంగా ఉన్నాయి. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద 'డబుల్ బ్లాక్‌బస్టర్' విజయాన్ని నమోదు చేస్తుందని గట్టి నమ్మకం ఉంది. నాని తన కెరీర్‌లో మరో విజయవంతమైన ప్రాజెక్ట్‌ను జోడించుకునేందుకు సిద్ధమవుతున్న ఈ తరుణంలో, ఈ సినిమాపై పూర్తి వివరాలు ఎప్పుడు వస్తాయా అని సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సమంత కీలక నిర్ణయం

హైదరాబాద్ – అక్టోబర్ 28: మన గళం, : అగ్ర కథానాయిక సమంత తాజాగా ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే వెండితెరపై లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన సమంత, ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, సమంత త్వరలోనే ఒక భారీ లేడీ ఓరియెంటెడ్ వెబ్ సిరీస్‌లో నటించడానికి అంగీకరించారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. నటిగా తన పరిధిని విస్తరించుకుంటూ, సమంత తీసుకున్న ఈ నిర్ణయం డిజిటల్ ప్రపంచంలో పెద్ద సంచలనం సృష్టించనుంది. ఈ వెబ్ సిరీస్ కథాంశంపై పరిశ్రమలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఇది పూర్తిగా థ్రిల్లర్/డ్రామా జానర్‌లో రూపొందనున్నట్లు తెలుస్తోంది. సమంత పాత్ర అత్యంత శక్తివంతంగా, మరియు భావోద్వేగాలతో కూడిన పాత్రగా డిజైన్ చేయబడిందని సమాచారం. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల విస్తృతి పెరిగిన నేపథ్యంలో, నటీనటులకు తమ నటనలోని వివిధ కోణాలను ప్రదర్శించడానికి వెబ్ సిరీస్‌లు చక్కటి వేదికగా మారాయి. ఈ సిరీస్ ద్వారా, సమంత నటనలోని కొత్త కోణాన్ని చూసే అవకాశం ప్రేక్షకులకు దక్కనుంది. ఈ సిరీస్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా చిత్రీకరించడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

సమంత ఇప్పటికే హిందీలో ఒక వెబ్ సిరీస్‌లో నటించి ప్రశంసలు అందుకున్నారు. అయితే, ఇది ఆమె పూర్తి స్థాయి, ప్రధాన పాత్రధారిగా నటిస్తున్న తొలి లేడీ ఓరియెంటెడ్ వెబ్ సిరీస్ కావడం విశేషం. ఈ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించేందుకు ఒక యువ, ప్రతిభావంతుడైన దర్శకుడిని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. సిరీస్ నిర్మాణ సంస్థ సైతం ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిష్మాత్మకంగా భావిస్తోంది. సమంత లాంటి స్టార్ నటి డిజిటల్ ప్రపంచంలోకి అడుగుపెట్టడం, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లకు కొత్త బలాన్ని ఇవ్వడంతో పాటు, మరికొంత మంది అగ్ర నటీమణులు ఈ మార్గాన్ని అనుసరించడానికి ప్రేరణగా నిలవనుంది. సమంత ఈ ప్రాజెక్ట్‌ను ఎంచుకోవడం వెనుక, కేవలం కంటెంట్ మరియు పాత్ర ప్రాధాన్యతలే ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. షెడ్యూల్స్ మరియు ఇతర ప్రాజెక్టుల విషయంలో స్పష్టత రాగానే, ఈ వెబ్ సిరీస్‌పై అధికారిక ప్రకటన వెలువడనుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కాస్టింగ్ మరియు ఇతర సాంకేతిక అంశాలపై పనులు జరుగుతున్నాయి. వెండితెరపై రాణిస్తూనే, డిజిటల్ తెరపై కూడా తన ప్రభావాన్ని కొనసాగించాలనుకుంటున్న సమంత ప్రయత్నం ఎంతవరకు విజయవంతం అవుతుందో వేచి చూడాలి.



## భారత్ జట్టులో మార్పులు - తొలి టెస్టు కోసం కొత్త వ్యూహం



మన గళం, అక్టోబర్ 27, 2025 :ముంబై : భారత క్రికెట్ జట్టు రాబోయే టెస్ట్ సిరీస్‌కు సన్నాహాలు వేగవంతం చేసింది. ఈసారి ఆటగాళ్ల ఎంపికలో ప్రధాన మార్పులు చోటుచేసుకున్నాయి. బోర్డు నిర్ణయించిన నూతన జాబితాలో అనుభవజ్ఞులకు విశ్రాంతి కల్పించి, యువతకు అవకాశమిచ్చింది. ఈ నిర్ణయంతో జట్టులో కొత్త ఉత్సాహం నెలకొంది. ప్రధాన ఆటగాళ్లు విశ్రాంతి తీసుకోవడంతో, రంజీ మరియు ఐపీఎల్‌లో రాణించిన యువ ఆటగాళ్లకు జట్టు తలుపులు తెరిచాయి. విరాట్, రోహిత్ వంటి సీనియర్లు ఆడకపోవడంతో, కెప్టెన్సీ బాధ్యతలు కేఎల్ రాహుల్‌కి అప్పగించే అవకాశం ఉంది. కోచ్ ద్రవిడ్ నాయకత్వంలో జట్టు శిక్షణ శిబిరం ముంబైలో కొనసాగుతోంది. పిచ్ పరిస్థితులు, వాతావరణం, వ్యూహాలపై ప్రత్యేక దృష్టి సారించారు. బౌలింగ్ విభాగంలో స్పిన్నర్లకు ప్రాధాన్యం ఇవ్వాలన్నది జట్టు యాజమాన్యం సంకల్పం. ఈ మార్పులు దేశీయ ఆటగాళ్లలో కొత్త ఆశలను రేకెత్తించాయి. తక్కువ అనుభవం ఉన్నప్పటికీ జూనియర్ ఆటగాళ్లు ప్రదర్శనతో ఆకట్టుకునేలా సిద్ధమవుతున్నారు. అభిమానులు కూడా ఈ కొత్త జట్టుపై ఆశాజనకంగా ఎదురుచూస్తున్నారు.

## ఫార్ములా వన్‌లో చార్లెస్ లెక్లెర్ ఆధిపత్యం - ఫెర్రారి జట్టుకు గర్వకారణం



మన గళం, అక్టోబర్ 27, 2025 : జపాన్ : ఫార్ములా వన్ రేసింగ్ ప్రపంచంలో మరోసారి చార్లెస్ లెక్లెర్ ఆధిపత్యం చాటుకున్నాడు. జపాన్‌లోని సుజుకా సర్క్యూట్‌లో జరిగిన అర్హత రౌండ్‌లో ఫెర్రారి డ్రైవర్ లెక్లెర్ వేగం, నియంత్రణలో అద్భుత ప్రతిభ కనబరిచి పోల్ పొజిషన్ సాధించాడు. తీవ్ర వర్షంలో జరిగిన ఈ అర్హత పోటీల్లో మెర్సిడెస్ డ్రైవర్ జార్జ్ రస్సెల్, రెడ్‌బుల్ స్టార్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్‌తో కఠిన పోటీ నడిచింది. అయితే, చివరి ల్యాప్‌లో లెక్లెర్ తన కారు నియంత్రణతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. కేవలం 1 నిమిషం 28 సెకన్లలో ట్రాక్ పూర్తి చేసి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఫెర్రారి జట్టు గ్యారేజీలో ఆనందం వెల్లివిరిసింది. లెక్లెర్ మాట్లాడుతూ, “ఇది నా కెరీర్‌లో అత్యంత సవాలుతో కూడిన ల్యాప్. మా జట్టు కృషికి ఇది ప్రతిఫలం” అని అన్నాడు. మరోవైపు వెర్‌స్టాపెన్ రెండవ స్థానంలో నిలిచి, “లెక్లెర్ నిజంగా అద్భుతం చేశాడు” అని అభినందించాడు. ఈ ఫలితంతో రేపు జరిగే ప్రధాన రేసులో ఫెర్రారి జట్టు ముందంజలో ఉండబోతోంది. అభిమానులు సుజుకా సర్క్యూట్‌లో లెక్లెర్ విజయం సాధించాలనే ఆకాంక్షతో ఎదురుచూస్తున్నారు. సీజన్ మొత్తం ఫెర్రారి జట్టు స్థిరంగా కొనసాగుతుండటం, లెక్లెర్ ఫార్మ్ పట్ల నిపుణులు ప్రశంసలు కురిపిస్తున్నారు. రేపటి ప్రధాన రేస్ ఫలితం డ్రైవర్స్ ఛాంపియన్‌షిప్ పట్టికను మలుపు తిప్పే అవకాశముందని అంచనా.

## బాస్కెట్‌బాల్‌లో పందెం కుంభకోణం - లీగ్‌లో అలజడి

మన గళం, అక్టోబర్ 27, 2025 : చికాగో : అమెరికన్ బాస్కెట్‌బాల్ లీగ్ (ఎన్‌బీఏ)లో భారీ పందెం కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన చికాగో నగరంలోని స్పోర్ట్స్ ఎథిక్స్ ఇన్వెస్టిగేషన్ సెంటర్ వద్ద దర్యాప్తు ప్రారంభమైంది. లీగ్‌లోని కొన్ని జట్ల ఆటగాళ్లు, మేనేజ్‌మెంట్ సభ్యులు రహస్యంగా పందెం వ్యవహారాల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సమాచారం అందుకున్న క్రీడా కమిషన్ దర్యాప్తు బృందం తక్షణ చర్యలు ప్రారంభించింది. మ్యాచ్ ఫలితాలను ప్రభావితం చేసే విధంగా డబ్బు లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడించింది. గత నెలలో జరిగిన మూడు కీలక మ్యాచ్‌ల వీడియోలు, టెలిఫోన్ రికార్డులు సీజ్ చేయబడ్డాయి. ఈ సంఘటనపై లీగ్ నిర్వాహకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. “క్రీడ పవిత్రతను కాపాడేందుకు ఎటువంటి రాజీ లేదు” అని లీగ్ చైర్మన్ ప్రకటించారు. అనుమానిత ఆటగాళ్లకు తాత్కాలిక సస్పెన్షన్ విధించారు. చికాగో పోలీసులు కూడా దర్యాప్తులో భాగస్వామ్యమై, సంబంధిత బ్యాంక్ లావాదేవీలను పరిశీలిస్తున్నారు. ఈ కేసు వెనుక ఉన్న మాఫియా ప్రభావం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.  బాస్కెట్‌బాల్ అభిమానులు, క్రీడా నిపుణులు ఈ ఘటనపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. “ఈ వ్యవహారం క్రీడ విశ్వసనీయతను దెబ్బతీస్తుంది” అని మాజీ ఆటగాళ్లు స్పందించారు. ఈ దర్యాప్తు ఫలితాలపై ఆధారపడి లీగ్ భవిష్యత్తు మారే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.

## శ్రేయాస్ అయ్యర్ ఆరోగ్యం ఆందోళనకరం - అభిమానులు ఆతృతగా ఎదురు చూపులు



మన గళం, అక్టోబర్ 27, 2025 : విశాఖపట్నం : భారత బ్యాట్స్‌మన్ శ్రేయాస్ అయ్యర్ ఆరోగ్య పరిస్థితి కాస్త ఆందోళనకరంగా మారింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో ఫీల్డింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు పడిపోవడంతో ఛాతీ భాగంలో గాయమైంది. వైద్య పరీక్షల తరువాత, ఆయనకు ఊపిరితిత్తుల సమీపంలోని మాంసకండరాల్లో దెబ్బ తగిలినట్లు వైద్యులు వెల్లడించారు. గాయం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, వైద్య బృందం ఆయనను వెంటనే ముంబైలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించింది. ప్రస్తుతం అయ్యర్ ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. డాక్టర్లు ఆయన పరిస్థితి స్థిరంగా ఉన్నప్పటికీ, పూర్తిగా కోలుకోవడానికి కొన్ని వారాలు పట్టవచ్చని తెలిపారు. జట్టు యాజమాన్యం ఆయన ఆరోగ్యం పై నిరంతరం సమాచారం సేకరిస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ వంటి సహచర ఆటగాళ్లు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అభిమానులు సోషల్ మీడియా ద్వారా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షలు వ్యక్తం చేస్తున్నారు. శ్రేయాస్ అయ్యర్ తిరిగి మైదానంలో కనిపించే రోజును క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

## ఫుట్‌బాల్ లీగ్‌లో సంచలనం - అగ్రజట్టు ఓటమి, అభిమానులకు నిరాశ



మన గళం, అక్టోబర్ 27, 2025 : హైదరాబాదు : అంతర్జాతీయ ఫుట్‌బాల్ ప్రీమియర్ లీగ్‌లో నిన్న రాత్రి సంచలన ఘటన చోటుచేసుకుంది. సీజన్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న ముంబై స్ట్రైకర్స్ జట్టు, చెన్నై వారియర్స్ చేతిలో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్ హైదరాబాదులోని జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా ప్రాంగణంలో జరిగింది. మొదటి అర్ధభాగంలో ముంబై జట్టు దాడి శైలితో ఆధిపత్యం చాటినా, రెండో అర్ధభాగంలో చెన్నై జట్టు వ్యూహాత్మక ఆటతీరుతో మ్యాచ్‌ను తన దిశగా మలిచింది. 78వ నిమిషంలో చెన్నై ఫార్వర్డ్ అనిల్ కుమార్ అద్భుత గోల్ సాధించగా, చివరి నిమిషాల్లో ముంబై రక్షణ విభాగం తప్పిదం కారణంగా మరో గోల్ ఇచ్చి మ్యాచ్‌ను కోల్పోయింది. మొత్తం 2%-%1 తేడాతో చెన్నై జట్టు విజయం సాధించింది. ఈ విజయంతో లీగ్ పట్టికలో చెన్నై వారియర్స్ మూడో స్థానానికి ఎగబాకగా, ముంబై జట్టు రెండో స్థానానికి జారిపోయింది. అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఉత్కంఠభరిత పోరాటాన్ని వీక్షించారు. మ్యాచ్ అనంతరం చెన్నై కోచ్ మాట్లాడుతూ, “మా ఆటగాళ్లు జట్టుగా పోరాడారు. ఇది క్రమశిక్షణ ఫలితం” అన్నారు. మరోవైపు ముంబై కెప్టెన్ తాము కొన్ని వ్యూహపరమైన పొరపాట్లు చేశామని అంగీకరించాడు. ఈ విజయం చెన్నై జట్టుకు సీజన్‌లో తిరుగులేని ఉత్సాహాన్ని అందించింది. అభిమానులు సోషల్ మీడియాలో తమ జట్టు గెలుపును ఘనంగా జరుపుకుంటున్నారు.

## అమెరికన్ ఫుట్‌బాల్‌లో అద్భుత విజయం - న్యూయార్క్ టైటాన్స్ ఘన గెలుపు




మన గళం, అక్టోబర్ 27, 2025  న్యూయార్క్ : అమెరికన్ ఫుట్‌బాల్ లీగ్‌లో నిన్న జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో న్యూయార్క్ టైటాన్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజయాన్ని కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ లాస్ ఏంజెల్స్‌లోని రివర్ పార్క్ స్టేడియంలో జరిగింది. జట్టు ప్రత్యర్థి క్యాలిఫోర్నియా హంటర్స్. ప్రథమార్థంలో టైటాన్స్ జట్టు కొంచెం వెనుకబడినా, రెండోర్థంలో ఆటగాళ్లు అద్భుతంగా రాణించారు. కెప్టెన్ మార్టిన్ నేతృత్వంలో ఆఖరి 15 నిమిషాల్లో రెండు కీలక టచ్‌డౌన్‌లు సాధించి జట్టు ఆధిక్యంలోకి వచ్చింది. ప్రేక్షకులు హర్షధ్వానాలతో స్టేడియాన్ని మార్మోగించారు. మొత్తం 31%-%24 తేడాతో టైటాన్స్ విజయం సాధించగా, ఈ ఫలితంతో లీగ్ పాయింట్ల పట్టికలో రెండవ స్థానానికి ఎగబాకింది. కోచ్ జేమ్స్ విల్సన్ మాట్లాడుతూ “జట్టు క్రమశిక్షణ, సమిష్టి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది” అన్నారు. ఈ విజయంతో న్యూయార్క్ టైటాన్స్ జట్టు ప్లే ఆఫ్ అవకాశాలను దాదాపుగా ఖాయం చేసుకుంది. మరోవైపు హంటర్స్ జట్టు అభిమానులు ఓటమి పట్ల నిరాశ వ్యక్తం చేశారు. అయితే, టైటాన్స్ ఆటగాళ్లు తమ ప్రతిభతో సీజన్ మొత్తంలో బలమైన సవాలు విసరగలరని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికన్ క్రీడాభిమానులు ఈ మ్యాచ్‌ను సీజన్‌లో అత్యంత ఉత్కంఠభరిత పోరాటంగా అభివర్ణించారు.

## బేస్‌బాల్ వరల్డ్ సిరీస్‌లో చరిత్రాత్మక పోరాటం - 18 ఇన్నింగ్స్ సస్పెన్స్‌తో ముగింపు



మన గళం, అక్టోబర్ 27, 2025 : అమెరికా : అమెరికా బేస్‌బాల్ ప్రపంచంలో నిన్న చోటుచేసుకున్న వరల్డ్ సిరీస్ మ్యాచ్ క్రీడా చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో సాగింది. హ్యూస్టన్‌లోని మినిట్ మేడ్ పార్క్‌లో జరిగిన పోరులో టెక్సాస్ రేంజర్స్ మరియు అట్లాంటా బ్రేవ్స్ జట్లు 18 ఇన్నింగ్స్ పాటు అద్భుతమైన పోరాటం ప్రదర్శించాయి. మొదట ఇన్నింగ్స్ నుంచే రెండు జట్లూ సమానంగా రాణించాయి. ప్రతి ఓవర్లో సస్పెన్స్, ప్రతి రన్‌కు పోటీ అనే స్థాయిలో ఆట సాగింది. తొలుత అట్లాంటా జట్టు ఆధిక్యం సాధించినా, చివరి దశలో రేంజర్స్ బ్యాట్స్‌మన్ టోమాస్ గార్షియా చేసిన హెూమ్‌రన్ జట్టును తిరిగి పోటీలోకి తీసుకువచ్చాడు. 18వ ఇన్నింగ్స్‌లో రేంజర్స్ జట్టు కీలక రన్ సాధించి విజయం కైవసం చేసుకుంది. మొత్తం 6 – 5 తేడాతో విజయాన్ని అందుకున్న ఈ జట్టు, సిరీస్‌లో 2%-%1 ఆధిక్యంలోకి చేరింది. ఈ మ్యాచ్ మొత్తం 6 గంటల 47 నిమిషాలు సాగింది, ఇది వరల్డ్ సిరీస్ చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన పోరాటాల్లో ఒకటిగా నిలిచింది. మ్యాచ్ అనంతరం రేంజర్స్ కెప్టెన్ “మా ఆటగాళ్లు చివరి నిమిషం వరకు పోరాడారు. ఈ విజయం మా జట్టు ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింది” అని అన్నారు. హ్యూస్టన్ స్టేడియంలో వేలాది మంది ప్రేక్షకులు ఈ మ్యాచ్ ఉత్కంఠను ఆస్వాదించారు. రాబోయే మ్యాచ్‌లపై ఇప్పుడు అభిమానుల్లో మరింత ఆసక్తి నెలకొంది.

## మహిళా క్రికెట్‌లో కొత్త వ్యూహం - ప్రపంచకప్ కోసం భారత్ మహిళా జట్టు సన్నాహాలు వేగవంతం

మన గళం, అక్టోబర్ 27, 2025 : బెంగళూరు : రాబోయే మహిళా ప్రపంచకప్ నేపథ్యంలో భారత మహిళా క్రికెట్ జట్టు సన్నాహాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ శిక్షణ శిబిరం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలోలిలి జరుగుతోంది. కోచ్ నూషిన్ అల్ ఖాదీర్ పర్యవేక్షణలో జట్టు ఆటగాళ్లు శారీరక దృఢత్వం, ఫిట్‌నెస్, వ్యూహాత్మక ప్రాక్టీస్‌లపై దృష్టి సారించారు. ప్రస్తుత జట్టులో యువ ఆటగాళ్లు ఎక్కువగా ఉండటంతో కొత్త వ్యూహాల రూపకల్పనకు ప్రాధాన్యం ఇవ్వబడుతోంది. స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్ వంటి సీనియర్లు తమ అనుభవంతో జట్టును ముందుకు నడిపిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో సఫలమైన బ్యాటింగ్, బౌలింగ్ కాంబినేషన్లను అనుసరించి శిక్షణ కొనసాగుతోంది. ప్రత్యేకంగా స్పిన్ బౌలింగ్ విభాగం బలపడేందుకు కొత్త కోచ్ సహకారంతో సాంకేతిక మార్పులు చేస్తున్నారు. ఫీల్డింగ్ డ్రిల్స్, రన్ అవుట్ ప్రాక్టీస్‌లలో ఆటగాళ్లు గట్టి శ్రమ చూపుతున్నారు. కోచ్ నూషిన్ మాట్లాడుతూ, “ఈ సారి ప్రపంచకప్‌లో మా లక్ష్యం స్పష్టంగా ఉంది – ప్రతి మ్యాచ్‌లో జట్టు సమిష్టిగా రాణించాలి” అని చెప్పారు. బీసీసీఐ అధికారులు కూడా శిబిరాన్ని సందర్శించి ఆటగాళ్లను ప్రోత్సహించారు. బెంగళూరులోని అభిమానులు ఈ శిబిరాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో హాజరయ్యారు. జట్టు ప్రాక్టీస్ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భారత మహిళా జట్టు ఈ సారి ప్రపంచకప్‌లో కొత్త చరిత్ర సృష్టిస్తుందనే నమ్మకం అభిమానుల్లో ఉప్పొంగుతోంది.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310